సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం । 8 । అక్టోబర్ । 2023



గంజాయి మత్తులో..

జిల్లాలో పలుచోట్ల గంజాయి విక్రయాలు సాగుతుండగా, యువకులు మత్తు బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. 8లో



ముగిసిన నామినేషన్లు

సింగరేణిలో కార్మిక సంఘం ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. శనివారం నాలుగు సంఘాలు నామినేషన్లు దాఖలు చేశాయి. 10లో

గరిష్టం / కనిష్టం
34° / 23°

వాతావరణం

జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది. ఉక్కపోత వాతావరణం ఉంటుంది.

న్యూస్‌రీల్

ఈవీఎం గోదాం తనిఖీ



ఈవీఎం గోదాంను తనిఖీ చేస్తున్న కలెక్టర్

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం ఆర్డీఓ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాంను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల శనివారం తనిఖీ చేశారు. ఈవీఎం, వీవీ ప్యాట్ యంత్రాలను పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేశారు. తనిఖీ నివేదిక ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, బీఎస్పీ నుంచి యెర్రా కామేష్, కాంగ్రెస్ నుంచి ఎల్.సంతోష్, సీపీఎం నుంచి ఎ.సత్యనారాయణ, బీజేపీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, సీపీఐ నుంచి వై.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పత్తి కొనుగోలుకు నాలుగు కేంద్రాలు..



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

సూపర్‌బజార్(కొత్తగూడెం): పత్తి కొనుగోలుకు జిల్లాలో నాలుగు కేంద్రాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో 2.5 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, 1,20,224 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని వివరించారు. కొత్తగూడెం, ఇల్లెందు, బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ఈ నెల మూడో వారం నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని వివరించారు. ప్రభుత్వం పత్తి క్వింటాల్‌కు రూ.7,020 మద్దతు ధర ప్రకటించిందని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీం, జిల్లా వ్యవసాయాధికారి కొర్స అభిమన్యుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఔషధ మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న ఆర్‌జేడీ ఝాన్సీలక్ష్మీబాయి, ఉద్యోగులు

అన్నపురెడ్డిపల్లి: అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలో సిబ్బంది ఔషధ మొక్కలు నాటాలని ఐసీడీఎస్ వరంగల్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్‌జేడీ) ఝాన్సీలక్ష్మీబాయి ఆదేశించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో పోషణ వాటిక ప్రోగ్రాంకు ఎంపికైన అన్నదైవం, పెద్దిరెడ్డిగూడెం-1 కేంద్రాలను శనివారం ఆమె సందర్శించారు. ఈ మేరకు కేంద్రాల్లో ఔషధ మొక్కలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలను నాటాలని తెలిపారు. ఆ తర్వాత ఆమె మొక్కలు నాటడంతో పాటు బాలికలకు కిశోరామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చండ్రుగొండ సీడీపీఓ నిర్మలజ్యోతి, సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన చట్టాలపై అవగాహన సదస్సు

భద్రాచలంఅర్బన్: భద్రాచలంలోని గిరిజనభవన్‌లో ఆర్వోఎఫ్‌ఆర్, ఎల్టీఆర్, పీసా చట్టాలపై శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, పీసా అధ్యక్ష, కార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొనగా సీనియర్ అడ్వకేట్ త్రినాథరావు హాజరై ఆయా చట్టాలపై వివరించారు. అనంతరం ఐటీడీఏ పీఓ ప్రతీక్‌జైన్ మాట్లాడగా ఆర్డీఓ మంగీలాల్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్‌తో పాటు సురేశ్‌బాబు, శ్రీనివాస్, ఉదయ్‌భాస్కర్‌రావు, మునీర్‌పాషా, అశోక్‌కుమార్, ప్రభాకర్‌రావు, హరీశ్, నర్సింహారావు, హరికృష్ణ పాల్గొన్నారు.

ఉపా కేసు ఉపసంహరించాలి

సింగరేణి(కొత్తగూడెం): సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొండా చరణ్‌పై పెట్టిన ఉపా కేసును ఉపసంహరించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నరసయ్య, కెచ్చెల రంగారెడ్డి కోరారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి విన్నవించాక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. చరణ్‌కు మావోయిస్టు పార్టీతో సంబంధాలు అంటగట్టి జైలుకు పంపడాన్ని పున:పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమర్లపూడి రాము, మాచర్ల సత్యం పాల్గొన్నారు.

చర్ల కేంద్రంగా..



స్వాధీనం చేసుకున్న పశువులతో నిండిపోయిన పాల్వంచలోని అన్నపూర్ణ గోశాల

పశువులను అక్రమంగా తరలిస్తున్న ముఠా

- ఛత్తీస్‌గఢ్ నుంచి జిల్లా మీదుగా హైదరాబాద్‌కు..
- చర్ల సంతలో కొనుగోలు చేసినట్లు నకిలీ రశీదులు
- అక్రమార్కులపై కనిపించని కఠిన చర్యలు



వాహనంలో ఖాళీ లేకుండా తరలిస్తున్న పశువులు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం: ఛత్తీస్‌గఢ్ నుంచి గోవులను అక్రమంగా హైదరాబాద్ తరలిస్తున్న ముఠా జిల్లాలోని చర్ల మండలాన్ని కేంద్రంగా చేసుకుని తమ పనులు చక్క బెట్టుకుంటోంది. పొరుగు రాష్ట్రాల నుంచి మాయమాటలతో కొనుగోలు చేసిన, అక్కడి ప్రజల కన్నుగప్పి దొంగలించిన పశువులను.. అదును చూసుకుని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలిస్తోంది.

తొలుత అటవీ ప్రాంతానికి చేర్చి..

హైదరాబాద్‌కి చెందిన గోమాంసం ఎక్స్‌పోర్ట్ చేసే కంపెనీలకు గోవులను అక్రమంగా సరఫరా చేసే ముఠా చర్ల కేంద్రంగా పని చేస్తోంది. కొందరు ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంతాల్లో గిరిజనులకు మాయమాటలు చెప్పి అడ్డికి పావుశేరు వంతున పశువులను కొనుగోలు చేస్తున్నారు. మరొక ముఠా ఆయా రాష్ట్రాల్లో స్వేచ్ఛగా తిరిగే పశువులను అదును చూసి దొంగలిస్తున్నారు. ఇలా పలు మార్గాల్లో పశువులను చర్ల మండలంలో ఉన్న తాలిపేరు బ్యాక్ వాటర్ సమీపంలోని అడవుల్లో ఉన్న రహస్య ప్రదేశానికి తరలిస్తున్నారు. అక్రమ రవాణాకు సమయం అనుకూలంగా ఉందనే సిగ్నల్స్ అందుకోగానే లారీలు, డీసీఎం, బొలెరో వాహనాల్లో తరలించుకుపోతున్నారు. మార్గమధ్యంలో తనిఖీల్లో చూపేందుకు వీలుగా చర్ల పశువుల సంతలో కొనుగోలు చేసినట్టుగా రశీదు చూపిస్తున్నారు. ఇందులో కొన్ని ఒరిజినల్‌వి ఉంటే మరికొన్ని డూప్లికేట్ రశీదులు ఉంటున్నాయి.

అక్రమంగా తరలించే మార్గాలు..

ఛత్తీస్, ఒడిశాల నుంచి అక్రమంగా రవాణా అవుతున్న పశువులు చర్ల పశువుల సంత పేరుతో ఆమోద ముద్ర వేయించుకున్న తర్వాత ఒక మార్గంలో అశ్వారావుపేట - ఖమ్మం మీదుగా హైదరాబాద్ వెళ్తాయి. మరో దారిలో చర్ల - భద్రాచలం - కొత్తగూడెం - ఖమ్మం మీదుగా కూడా తరలిస్తున్నారు. ప్రభుత్వ విభాగాల నిఘా ఎక్కువగా ఉంటే చర్ల దగ్గర గోదావరి నది దాటించి మణుగూరు - తాడ్వాయి - వరంగల్ మీదుగా కూడా తరలిస్తున్నారు.

పట్టుకున్నవన్నీ పాల్వంచకే..

ఛత్తీస్‌గఢ్, ఏపీ రాష్ట్రాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సరిహద్దులు ఉన్నాయి. దీంతో పాల్వంచ, అశ్వారావుపేటల దగ్గర అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఉన్నాయి. ఫారెస్ట్, పోలీసులు కూడా రెగ్యులర్‌గా చేపట్టే తనిఖీల్లో అక్రమంగా రవాణా అవుతున్న పశువులను పట్టుకోవడం పరిపాటిగా మారింది. ఇలా పట్టుకున్న ఆవులు, బర్రెలను గోశాలకు తరలిస్తున్నారు.

జాగా లేదు

పాల్వంచలోని ఎనిమిదెకరాల విస్తీర్ణంలో 1996లో అన్నపూర్ణ గోశాల ప్రారంభమైంది. ఇక్కడ రెండు వందలకు మించి పశువులను ఉంచేందుకు వీలు లేదు. కానీ జిల్లా నలుమూలల్లో ఎక్కడ పశువులు పట్టుబడినా రిజిస్టర్డ్ గోశాలగా గుర్తింపు ఉన్న అన్నపూర్ణ గోశాలకే తీసుకొస్తున్నారు. సగటున వారంలో యాభైకి పైగా అక్రమ రవాణా అవుతున్న పశువులు ఈ గోశాలకు వస్తున్నాయి. తమ దగ్గర స్థలం లేదని నిర్వాహకులు చెబుతున్నా వినకుండా పశువులను అక్కడ దించేస్తున్న పోలీసులు రిజిస్టర్‌లో సంతకం చేయించుకుంటున్నారు . అంతకు మించి మరో మార్గం ఖాకీల దగ్గర కూడా లేదు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 800వరకు అక్రమ రవాణా పశువులను తెచ్చినట్టు గోశాల నిర్వాహకులు ఆంజనేయ శర్మ తెలిపారు. ఇక నిఘా వర్గాల కన్నుగప్పి పట్టుబడకుండా హైదరాబాద్‌కు తరలిపోతున్న పశువుల సంఖ్య వేలలో ఉంటోంది.

కఠిన చర్యలేవీ?

గంజాయి, కలప అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న వివిధ ప్రభుత్వ విభాగాలు పశువుల అక్రమ రవాణాపై చూసీచూడనట్టుగా వదిలేస్తున్నారు. మహా అయితే అక్రమ రవాణాను అడ్డుకుని కేసులు పెడుతున్నారు. తీవ్రంగా గాయపడిన పశువులను గోశాలకు తరలించి చేతులు దులుపుకుంటున్నారు. అంతేతప్ప అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

అవిశ్వాసానికి తొలగిన అడ్డంకులు

- మున్సిపల్ చైర్మన్ల పిటీషన్లను కొట్టివేసిన హైకోర్టు
- ఇక కలెక్టర్ నిర్ణయం కోసం ఎదురుచూపు
- కోర్టు ఉత్తర్వులు అందాక మరోసారి కలెక్టర్‌ను కలవాలని కౌన్సిలర్ల యోచన
- ఇల్లెందు పురపాలికలో అసమ్మతి సభ్యుల సమాలోచనలు



అవిశ్వాసం నోటీస్ అందజేసిన కౌన్సిలర్లు(ఫైల్)

ఇల్లెందు: మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలను ఆపాలని వేసిన పిటీషన్లను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. దీంతో ఇల్లెందు పురపాలక సంస్థలోని అసమ్మతి కౌన్సిలర్ల అవిశ్వాసం తీర్మానానికి ఆటంకం తొలగినట్లయింది. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల మున్సిపాలిటీల్లో అవిశ్వాసానికి నోటీసులు ఇవ్వగా, అవిశ్వాసం ఆపాలంటే 28 మంది మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు మున్సిపల్ చట్ట సవరణ బిల్లు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో వచ్చే జనవరి వరకు అవిశ్వాసానికి అవకాశం లేదని కౌన్సిలర్లు ఎదురు చూశారు. తాజాగా కోర్టు పిటీషన్లను కొట్టివేయడంతో మూడు నెలల ముందే అవకాశం లభించింది. కాగా ఇల్లెందు అసమ్మతి కౌన్సిలర్లు అందజేసిన అవిశ్వాసం నోటీస్ కలెక్టర్ వద్ద పెండింగ్ ఉంది. కోర్టు ఉత్తర్వులు అందాక కలెక్టర్ ఎలా స్పందిస్తారో చూసి, అనంతరం కార్యాచరణ చేపట్టాలని, అవసరమైతే మరోసారి కలెక్టర్‌ను కలిసి విన్నవించాలని యోచిస్తున్నట్లు సమాచారం.

గత ఫిబ్రవరి 6న అవిశ్వాసం నోటీస్

ఇల్లెందు మున్సిపల్ కౌన్సిలర్లు గత ఫిబ్రవరి 6న కలెక్టర్‌కు అవిశ్వాస నోటీస్ అందజేశారు. అంతకు ఆరు నెలల ముందు నుంచే పాలకవర్గంలో అసమ్మతి మొదలైంది. చైర్మన్‌కు వ్యతిరేకంగా 23 అంశాల మీద ఫిర్యాదు చేయగా, ఆర్డీఓ ప్రత్యేక అధికారిగా విచారణ కూడా జరిపారు. పాలకవర్గంలో 24 మంది సభ్యులు ఉండగా, 21 మంది అధికార బీఆర్‌ఎస్ సభ్యులే. కేవలం ముగ్గురే ఇతర పార్టీల సభ్యులు ఉన్నారు. ఇందులో 15 మంది సభ్యులు సంతకాలు చేసిన అవిశ్వాసం నోటీస్‌ను, 12 మంది కలెక్టర్‌కు అందించారు. అనంతరం ఆ 12 మంది సభ్యులు క్యాంపునకు తరలి వెళ్లారు. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లతోపాటు ఇల్లెందు చైర్మన్ కూడా కోర్టును ఆశ్రయించగా, సభ్యులు క్యాంపు వీడి ఇళ్లకు చేరారు. అప్పటి నుంచి బీఆర్‌ఎస్ పెద్దలు చర్చలు, జరుపుతూనే ఉన్నారు. కాగా ఇటీవల చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషాల మధ్య సయోధ్య కుదిరింది. అయితే ఈ పరిణామాన్ని సైతం 13 మంది కౌన్సిలర్లు వ్యతిరేకించి, తాము చైర్మన్‌తో కలువబోమని ప్రకటించారు.

త్వరలోనే కోర్టు అందుబాటులోకి..

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, పక్కన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట: త్వరలోనే దమ్మపేటలో కోర్టు అందుబాటులోకి వస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు. శనివారం ఆయన ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కోర్టు భవనాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ఇప్పటికే కోర్టుకు సంబంధించిన నిర్వహణ సామగ్రిని దమ్మపేట భవనానికి తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, సీఐ కరుణాకర్, ఎస్సై రవికుమార్, సర్పంచ్ వెంకటేశ్వరరావు, కోర్టు ఏఓ అనితా వాణి, సూపరింటెండెంట్ రామిశెట్టి రమేష్, బార్ అసోసియేషన్ సభ్యులు పాకాలపాటి శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, గొంది మురళీమోహన్, సంధ్యారాణి, విజయ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.

కంటి చూపును రక్షించుకోవాలి

కొత్తగూడెంటౌన్: సర్వేంద్రియానం నయనం ప్రధానమని, అందరూ కంటి చూపును రక్షించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉదయం న్యాయవాదులకు, గుమాస్తాలు, ఉద్యోగులు, కోర్టు సిబ్బంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు, దుంద్ర రమేష్, కాసాని రమేష్, ఖమ్మానికి చెందిన శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆస్పత్రి సిబ్బంది శ్రీనివాస్, పృథ్వీ, రవికుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచరూరల్: మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి డెయిరీ సైన్స్ సబ్జెక్ట్ బోధించేందుకు అర్హులైన అధ్యాపకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.చిన్నప్పయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్ట్‌లో 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత పొంది ఉండాలని పేర్కొన్నారు.నీట్, సెట్, పీహెచ్‌డీ అర్హత, బోధన అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. ఈ నెల 9న ఉదయం 11గంటలకు ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు.

వెలుగులు విరజిమ్మేనా..?



లక్ష్మీదేవిపల్లి వద్ద బీసీఎం జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ స్తంభాల ఏర్పాటుకు నిర్మించిన దిమ్మె

- జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు కరువు
- లక్ష్మీదేవిపల్లి నుంచి పెద్దమ్మగుడి వరకు అంధకారమే..
- 2022లో రూ. 2 కోట్ల సీఎస్సార్ నిధులు మంజూరు
- ఎట్టకేలకు నేడు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పాల్వంచరూరల్: బీసీఎం జాతీయ రహదారిపై రాత్రి వేళ అంధకారం అలుముకుంటోంది. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సెంట్రల్ లైటింగ్ పనుల నిర్మాణంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి నుంచి పెద్దమ్మతల్లిగుడి వరకు సెంట్రల్ లైటింగ్ నిర్మాణానికి 2022లో రూ.2.01 కోట్ల సీఎస్సార్ నిధులు మంజూరయ్యాయి. పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో కొనసాగుతున్న ఈ పనులు బీసీఎం జాతీయ రహదారి పొడవున ఆరు కిలోమీటర్ల మేర చేపట్టాల్సి ఉంది. డివైడర్ మధ్యలో 135 విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాల్సి ఉంది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పోల్స్ ఏర్పాటుకు అవసరమైన దిమ్మెలు నిర్మించారు. పెద్దమ్మగుడి నుంచి కేశవాపురం వరకు 20 విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారు. కానీ కేశవాపురం నుంచి బస్వతారాకకాలనీ, లక్ష్మీదేవిపల్లి పంచాయతీ వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయకుండా వదిలేశారు.

జాతీయ రహదారిపై చిమ్మచీకటి..

లక్ష్మీదేవిపల్లి నుంచి పెద్దమ్మగుడివరకు జాతీయ రహదారి వెంట చీకట్లు అలుముకుంటున్నాయి. సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళ ప్రమాదాలు జరుగుతున్నాయి. 24 గంటలూ వాహనాల రద్దీ అధిక ఉండే నేషనల్ హైవేపై విద్యుత్ లేకపోవడం గమనార్హం. అధికారుల అలసత్వంతోనే పనుల్లో జాప్యం జరుగుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నేడు శంకుస్థాపన

సెంట్రల్ లైటింగ్ పనులకు నేడు పెద్దమ్మగుడి వద్ద ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నట్లు ఏఈ తెలిపారు. కాగా పనులు మొదలై నెలరోజులవుతుండగా, ఆదివారం శంకుస్థాపన చేయనుండటం చర్చనీయాంశంగా మారింది.

త్వరలో పూర్తిచేస్తాం



లక్ష్మీదేవిపల్లి నుంచి పెద్దమ్మగుడి వరకు సాగుతున్న సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను తర్వలోనే పూర్తిచేస్తాం. ఇప్పటివరకు విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు దిమ్మెల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కొన్ని పోల్స్ కూడా ఏర్పాటు చేశారు. మిగిలిన పోల్స్ కూడా ఏర్పాటు చేసి, వెలుగులు అందిస్తాం.

–అనిల్‌కుమార్, పీఆర్ ఏఈ

వచ్చేది మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వమే..

ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు



ఎంపీ నామా, ఎమ్మెల్యే రాములునాయక్, మదన్‌లాల్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

జూలూరుపాడు: వచ్చే ఎన్నికల్లో అందరూ ఐక్యంగా కృషి చేసి వైరా ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జూలూరుపాడు మండలం గుండెపుడిలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్, అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌తోపాటు ఎంపీ పాల్గొని మాట్లాడారు. చిన్నచిన్న విభేదాలు ఉన్నా కార్యకర్తలంతా కలిసికట్టుగా బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కోసం కృషి చేయాలని సూచించారు. బావ, బావమరిది రాములునాయక్, మదన్‌లాల్ కలిసి పని చేసేందుకు ముందుకొచ్చిన నేపథ్యాన కార్యకర్తలు కూడా సహకరిస్తే విజయం సొంతమవుతుందని చెప్పారు. ఆ తర్వాత ఎమ్మెల్యే రాములునాయక్, అభ్యర్థి మదన్‌లాల్ మాట్లాడగా తొలుత జూలూరుపాడు శ్రీసాయిబాబా ఆలయం నుంచి సభావేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. తొలుత మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. రైతు బంధు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నల్లమల వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు యల్లంకి సత్యనారాయణ, పోలుదాసు గోపాలకృష్ణమూర్తి, పొన్నెకంటి సతీష్‌కుమార్, లావుడ్యా సోనీ, భూక్యా కళావతి, ఎదళ్లపల్లి వీరభద్రం, గాదె నిర్మల, బాదావత్ బాలాజీ, కాజా విజయరాణి, నున్నా రంగారావు, వేల్పుల నరసింహారావు, మూడ్ చిట్టిబాబు, చౌడం నర్సింహారావు, చావా వెంకటరామారావు, కోడెం సీతాకుమారి, సాయిన్ని శ్రీనివాసరావు, చాపలమడుగు రామ్మూర్తి, నిమ్మటూరి కనకయ్య, మోదుగు రామకృష్ణ, పణితి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రామయ్య భూములకు 'రక్షణ'

- ఏపీలో స్థలాలను గుర్తిస్తున్న దేవస్థానం అధికారులు
- అన్యాక్రాంతం కాకుండా బోర్డుల ఏర్పాటు
- ఆపై అధికారికంగా కౌలుకు ఇచ్చేలా కసరత్తు
- పురుషోత్తపట్నం భూములు కూడా వస్తే ఓ కొలిక్కి..



కర్నూలు జిల్లాలో స్వాధీనం చేసుకుని కౌలుకు ఇచ్చిన భూమిలో ఈఓ, ఇతర అధికారులు

భద్రాచలం: శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం భూముల రక్షణకు ఆలయ అధికారులు కృషి చేస్తున్నారు. దేవస్థానం లెక్కల ప్రకారం రామయ్యకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్‌లలో 1,350 ఎకరాల భూమి ఉంది. అత్యధికంగా భద్రాచలం శివారు ప్రాంతంలో ఉన్న ఏపీలోని పురుషోత్తపట్నం గ్రామంలో 889 ఎకరాలు ఉండగా, గుంటూరు, కర్నూలు తదితర జిల్లాల్లో సుమారు 450 ఎకరాలు ఉంది. గత ఈవోలు, అధికారులు సరైన దృష్టి సారించకపోవడం ఆలయ భూములు చాలావరకు అన్యాక్రాంతమయ్యాయి. కొన్నిచోట్ల నామమాత్రపు కౌలుతో కౌలుదారుల చేతుల్లో ఉన్నాయి.

ఏపీలో నాలుగెకరాలు స్వాధీనం

దేవస్థానం ఈఓగా రమాదేవి బాధ్యతలు చేపట్టాక ఆలయ భూముల రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. ఈమె గతంలో దేవాదాయ శాఖ హైదరాబాద్ కార్యాలయంలో ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగంలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. పలుచోట్ల అన్యాక్రాంతమైన భూములను రక్షించి తిరిగి ఆయా దేవస్థానాలకు అప్పగించారు. ఆ అనుభవంతో రామయ్య భూములపై ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా గురు, శుక్రవారాల్లో కర్నూలు, గుంటూరు జిల్లాల్లో పర్యటించారు. కర్నూల్ జిల్లా ఓర్వకల్ మండలం కాల్వ గ్రామంలో సర్వే నంబర్ 773/2లో ఉన్న ఎకరం భూమిని స్వాధీనం చేసుకొని సంవత్సరానికి రూ. 8 వేల చొప్పున కౌలుకు ఇచ్చారు. గుంటూరు జిల్లా తాటికొండ మండలం పాములుపాడు గ్రామంలో సర్వే నంబర్ 381/ఏలో ఉన్న మూడు ఎకరాల భూమిని గుర్తించి దేవస్థాన బోర్డు ఏర్పాటు చేసి, ఆలయ ఆధీనంలోకి తెచ్చారు.

పురుషోత్తపట్నం భూములపై దృష్టి..

భద్రాచలం శివారు పురుషోత్తపట్నం గ్రామంలో 889 ఎకరాలు ఉండగా, అందులో సుమారు 750 ఎకరాలు కౌలు దారులు, ఇతర ఆక్రమణదారుల చేతుల్లో ఉంది. ఆలయ ఆధీనంలో 104 ఎకరాలు ఉండగా, కొంత స్థలంలో గోశాల నిర్మిస్తున్నారు. మిగిలిన భూముల్లో తరచుగా అక్రమ నిర్మాణాలను చేపట్టడం, దేవస్థానం సిబ్బంది అడ్డుకోవడం జరుగుతోంది. ఈ క్రమంలో దేవస్థానం ఏపీ హైకోర్టుకు వెళ్లగా, ఆ భూములను స్వాధీనం చేసుకుని ఆలయానికి అప్పగించాలని ఏపీ రెవెన్యూ శాఖను న్యాయస్థానం ఆదేశించింది. అయినా భూములు అప్పగించలేదు. దీంతో ఈవో రమాదేవి ఏపీ దేవాదాయ శాఖ మంత్రిని అమరావతిలో కలిసి భూములను అప్పగించాలని కోరారు. ఆ భూముల్లో పర్యాటక, దర్శనీయ ప్రాంతాలను ఏర్పాటు చేసేందుకు, ఇతర వసతి గదులు, గోశాల అభివృద్ధికి సహకరించాలంటూ అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని సైతం కలిశారు. సానుకూలంగా స్పందించినా ఆ భూములు మాత్రం ఇప్పటివరకు దేవస్థానానికి అందలేదు. దీంతో ఈఓ పాడేరు కలెక్టర్, సబ్ కలెక్టర్, ఇతర అధికారులను కలిసి ఆ భూములను అప్పగించాలని విన్నవించారు. ఈ సమస్య పరిష్కారమైతే రామయ్య భూముల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చినట్టే.

తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం



శ్రీసీతారామ చంద్రస్వామివారి భూములను పరిరక్షించేందుకు కార్యాచరణ రూపొందించి అమలుచేస్తున్నాం. అన్యాక్రాంతమైన భూములను గుర్తించి లీగల్‌గా స్వాధీనం చేసుకొని బోర్డులను ఏర్పాటు చేసి కౌలుకు ఇస్తున్నాం. ఇక పురుషోత్తపట్నం భూములు స్వాధీనం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే ఏపీ మంత్రి, అధికారులను కలిసి విన్నవించాం.

–ఎల్.రమాదేవి, రామాలయం ఈఓ

క్లుప్తంగా

రామయ్యకు సువర్ణ తులసీ అర్చన


నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకుడు

భద్రాచలం: శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారికి సువర్ణ తులసీ అర్చన నిర్వహించారు. తొలుత తెల్లవారు జామున గర్భగుడిలో స్వామివారికి సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. అనంతరం స్వామివారిని మేళతాళాల నడుమ గర్భగుడి నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి బేడా మండపంలో కొలువుదీర్చారు. విశ్వక్సేన పూజ, పుణ్యావాచనం అనంతరం కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, అమ్మవారికి కంకణధారణ, యోక్త్రధారణ గావించి నిత్య కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు.

ఘనంగా శ్రీ బాలాజీ కల్యాణం


స్వామి వారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని శనివారం ఘనంగా జరిపించారు. స్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామివారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి కల్యాణం అనంతరం భక్తులకు ఆలయ అధికారులు అన్నప్రసాదాలను అందజేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఎంపీ, ఎమ్మెల్యే బుజ్జగింపులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం పట్టణంలో బీఆర్ఎస్ కీలకనేత, వనమా అనుచరుడు కొంతకాలంగా పార్టీపై అసంతృప్తితో ఉన్న కాసుల వెంకట్‌ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు బుజ్జగించారు. శనివారం రాత్రి ఆయన ఇంటికి వెళ్లి మాట్లాడారు. కొంతకాలంగా పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత ఇవ్వటం లేదనే అసంతృప్తితో ఉన్నట్లు, బీఆర్ఎస్‌ను వీడి తన సతీమణి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాసుల ఉమారాణితో కలిసి కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జోరుగా సాగింది. ఈ నేపథ్యంలో ఎంపీ కలిసి బుజ్జగించారు. పార్టీలోనే ఉండాలని సూచించి, భవిష్యత్‌కు భరోసా ఇవ్వడంతో వెంకట్ మెత్తబడినట్లు సమాచారం.

దుక్కిటెద్దులు చోరీ

గుండాల: ఇంటి సమీపంలో కట్టేసిన దుక్కిటెద్దులను గుర్తు తెలియని వ్యక్తులు బొలెరో వాహనాల్లో ఎత్తుకెళ్లారు. అడ్డుకోబోయిన రైతులపై రాళ్లు విసిరారు. ఈ సంఘటన ఆళ్లపల్లి మండలంలో శనివారం చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అనంతోగు గ్రామంలో పూనెం వసంతరావుకు చెందిన ఒక దుక్కిటెద్దు, ముత్తాపురం గ్రామానికి చెందిన పేనెం మంగమ్మకు చెందిన రెండు దుక్కిటెద్లు, టేకులపల్లి మండలం సిద్దారం గ్రామం వజ్జ పగడయ్యకు చెందిన రెండు దుక్కిటెద్లను శనివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు బొలెరో వాహనాల్లో తీసుకెళ్లారు. కాగా, బొలెరోలో పశువులను ఎక్కిస్తుండగా.. వాటి అరుపులు విన్న రైతులు వారిని అడ్డుకోబోతుండగా.. దొంగలు రాళ్లు విసిరారు. దీంతో భయంతో రైతులు దక్కరకు వెళ్లకుండా చుట్టుపక్క గ్రామాలకు సమాచారం అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక్కోదుక్కి రూ.50వేలు ఉంటుందని రైతులు వాపోయారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య కాపురానికి రావడం లేదని..

మావోయిస్టుల పేరుతో కరపత్రాలు సృష్టించి బెదిరింపులు

టేకులపల్లి: భార్య కాపురానికి రావడం లేదని మావోయిస్టుల పేరుతో నకిలీ కరపత్రాలు సృష్టించి భార్య తరపు బంధువులను బెదిరించిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్‌ఐ గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లికి చెందిన తేజావత్ జంపన్నకు అదే గ్రామానికి చెందిన ఓ యువతితో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. కాగా, వీరిద్దరి మధ్య గొడవ కారణంగా భార్య పుట్టింటికి వెళ్లగా.. జంపన్న ఎన్నిసార్లు ప్రయత్నించినా భార్య కాపురానికి రావడం లేదు. దీనికి ఆమె బంధువులు ఇస్లావత్ మంగ్య, ఇస్లావత్ తిరుపతి, ఇస్లావత్ గణేష్‌లే కారణమని భావించిన జంపన్న ఈ ముగ్గురినీ చంపుతానని బెదిరిస్తూ మావోయిస్టుల పేరుతో నకిలీ కరపత్రాలు సృష్టించి ఈ ముగ్గురి ఇంటి వద్ద వేశాడు. దీన్ని గమనించిన ఆ ముగ్గురు వ్యక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

గంజాయి మత్తులో యువత

- భవిష్యత్, ఆరోగ్యం కోల్పోతున్న యువకులు
- పాల్వంచలో పలు చోట్ల గంజాయి తాగుతున్న వైనం
- టైరు పంక్చర్ వేసే బోనోఫిక్స్ మత్తుకూ అలవాటు


కేటీపీఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్ సమీపంలోని ఆధ్యాత్మిక కేంద్రంలో మద్యం బాటిళ్లు

పాల్వంచ: కొందరు యువకులు గంజాయి మత్తులో చిత్తవుతున్నారు. విలువైన భవిష్యత్‌ను కోల్పోతున్నారు. ఇటీవల ఇద్దరు యువకులు మోటార్ సైకిల్‌పై వెళుతూ డివైడర్‌కు ఢీకొని అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతదేహాలను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, తోటి విద్యార్థులు, స్నేహితులు భారీ సంఖ్యలో చూసేందుకు వచ్చారు. వచ్చిన వారంతా మత్తులో జోగుతూ నానా రభస చేశారు. వారంతా మద్యం, గంజాయి తాగి వచ్చినట్లు అక్కడి వారంతా చర్చించుకోవడం కనిపించింది. పాల్వంచ, పరిసర ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు జరుగుతూనే ఉన్నాయి. జిల్లా సరిహద్దున ఉన్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్ర ప్రాంతాల్లో గంజాయి అధికంగా దొరుకుతుంది. అశ్వాపురం, దుమ్ముగూడెం తదితర ఏజెన్సీ ప్రాంతాల్లోని కొండలపై గంజాయి పండిస్తున్నట్లు కొందరు చెబుతున్నారు. దీంతో గంజాయి రవాణా విచ్చలవిడిగా సాగుతోంది. ఇక విద్యార్థులు బోనోఫిక్స్ వాసనకు అలవాటుపడుతున్నారు. టైర్లకు పంక్చర్లు వేసే ఈ పదార్థాన్ని పీల్చుతూ అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. కాంట్రాక్టర్స్ కాలనీ వెనుక భాగం సీఎస్‌ఐ సమాధుల వద్ద ఉండే నిర్మానుష్య ప్రదేశం, పాత పాల్వంచ చింతల చెర్వు కట్ట, పాం


తెలంగాణనగర్‌లో అమ్మకందారులు వదిలేసిపోయిన గంజాయి బ్యాగులు (ఫైల్)

దురంగాపురం వెళ్లేదారిలో, ఆడమ్స్ కళాశాలకు వెళ్లే దారిలో, సీతారామ పట్నం, ఇందిరాప్రియదర్శిని కాలనీ, కేటీపీఎస్ పరిసర ప్రాంతాల్లో యువకులు బహిరంగంగా మద్యం తాగుతున్నారు. మత్తు పదార్థాలు సేవిస్తున్నారు. ఇటీవల తెలంగాణా నగర్ కాలనీలో గంజాయి అమ్మేందుకు కొందరు వ్యక్తులు రాగా స్థానికులు గుర్తించి పట్టుకునేందుకు ప్రయత్నించారు. దీంతో గంజాయి బ్యాగులను అక్కడే వదిలి పరారయ్యారు.

కేటీపీఎస్ కాలనీల్లోనూ..

కేటీపీఎస్ కాలనీకి చెందిన యువకులు, బయటి వారు వచ్చి పలు నిర్మానుష్య ప్రదేశాల్లో మత్తు పదార్థాలు సేవిస్తున్నారు. ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్ సమీపంలోని ఓ యోగా కేంద్రం ప్రస్తుతం అసాంఘిక కార్యక్రమాలకు అలవాలంగా మారింది. ఇటీవల కొందరు విద్యార్థులు బోనోఫిక్స్ తాగుతూ ఎస్‌పీఎఫ్ పోలీసుల కంటపడగా, హెచ్చరించి పంపినట్లు సమాచారం. ఇక కేటీపీఎస్ కాలనీల్లో అనేక క్వార్టర్లు శిథిలావస్థకు చేరడంతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

డీఎంహెచ్‌ఓ జేవీఎల్ శిరీష

అశ్వారావుపేటరూరల్: జ్వరాల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ జేవీఎల్ శిరీష అన్నారు. మండలంలోని వినాయకపురం, గుమ్మడవల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పీహెచ్‌సీల పరిధిలో ఇప్పటి వరకు నమోదైన జ్వరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపీ, కాన్పులు తదితర రికార్డులను తనిఖీ చేశారు. జ్వరంతో చికిత్స పొందుతూ చిన్నారని శాన్వి మృతి చెందిన ఘటనపై స్థానిక వైద్యాధికారి రాందాస్ నాయక్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ జ్వరం కేసులను నిర్లక్ష్యం చేయవద్దని, జ్వరపీడితులకు తప్పనిసరిగా టీ హబ్ ద్వారానే పరీక్షలు చేయించాలని, అత్యవసర కేసులు ఉంటే తక్షణమే జిల్లా ఆస్పత్రికి పంపించాలని


వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

సూచించారు. జ్వరాల తీవ్రత తగ్గే వరకు పీహెచ్‌సీల పరిధిలో వైద్య శిబిరాలను కొనసాగించాలన్నారు. ఏపీలోని గ్రామీణ వైద్యుడు అవగాహన లోపంతో చేసిన వైద్యంతోనే బాలిక మృతి చెందినట్లు గుర్తించామని తెలిపారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, పీహెచ్‌సీ వైద్యులు రాందాస్ నాయక్, కృష్ణ దీపక్‌రెడ్డి, మధులిక, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

రైల్వే ట్రాక్ పనులను అడ్డుకున్న గ్రామస్తులు


గ్రామస్తులతో మాట్లాడుతున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

మణుగూరుటౌన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బీటీపీఎస్‌కు సింగరేణి నుంచి బొగ్గు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్న రైల్వే ట్రాక్ పనులను చెరువు ముందు సింగారం గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. రైల్వే ట్రాక్ నిర్మాణం వల్ల తమ 22 కుటుంబాలకు రహదారి సౌకర్యం లేకుండా పోతోందని, తమకు కూడా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కల్పించాలని గతంలో నుంచి కోరుతున్నామని, అయినా ఆ అంశంపై నిర్ణయం తీసుకోవడంలో తాత్సారం జరుగుతోందని వాపోతున్నారు. ఈ విషయాన్ని రైల్వే కాంట్రాక్టర్ నుంచి సమాచారం అందుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడకు చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి, తాత్కాలిక రహదారిగా మరో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

జ్వర బాధితురాలిని కొట్టిన డాక్టర్..

కొత్తగూడెంరూరల్: జ్వరంతో బాధపడుతున్న ఓ బాలికను ప్రైవేట్ డాక్టర్ కొట్టిన సంఘటన ఇది. కొత్తగూడెం పట్టణంలో శనివారం చోటు చేసుకున్న ఈ సంఘటన వివరాలను బాలిక తల్లి విలేకరులతో ఇలా తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు ప్రాంతానికి చెందిన స్పందన కూతురు వెన్నెలకు జ్వరం రావడంతో ఈనెల 4న కొత్తగూడెం పట్టణంలోని కార్తికేయ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ వైద్యులు చికిత్స అందించాక రూ.15 వేలు తీసుకొని మరుసటి రోజు వెన్నెలను డిశ్చార్ చేశారు. కాగా ఆ బాలికకు 6వ తేదీన మళ్లీ జ్వరం రావడంతో అదే ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఈనేపథ్యాన చేతికి ఇంజక్షన్ వేయగా.. నొప్పి వస్తుందని అరవడంతో అక్కడే ఉన్న డాక్టర్ సీతారాంప్రసాద్ విచక్షణ కోల్పోయి వెన్నెలను కొట్టడంతో పాటు తనను కూడా బయటకు పంపించారని ఆ బాలిక తల్లి స్పందన ఆరోపిస్తుంది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శిరీషాకు ఫిర్యాదు చేయనున్నట్లు స్పందన తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న బాలిక తల్లి స్పందన

బిల్లు కట్టాల్సి వస్తోందని..

జ్వరంతో వెన్నెలను ఆస్పత్రికి తీసుకురాగా చికిత్స అందించి డిశ్చార్జ్ చేశాం. మరుసటి రోజు మరల జ్వరం వచ్చిందని ఆస్పత్రికి తీసుకురాగా మా సిబ్బంది ఇంజక్షన్ వేశారు. ఇందంతా బాగానే ఉన్నా మరలా బిల్లు ఎక్కడ కట్టాల్సి వస్తుందోనని తప్పుడు ఆరోపణలు చేసి ఇంటికి తీసుకెళ్లారు.

– సీతారాంప్రసాద్, కార్తికేయ ఆస్పత్రి డాక్టర్

బైక్, ఆటోను ఢీకొట్టిన ట్యాంకర్..

ఇద్దరికి గాయాలు..

అశ్వాపురం: మద్యం మత్తులో ఓ సిమెంట్ ట్యాంకర్ డ్రైవర్ బైక్‌తో పాటు ఆటోను ఢీకొట్టగా ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. మణుగూరు వెళ్తున్న ఓ సిమెంట్ ట్యాంకర్ మండల పరిధిలోని మిట్టగూడెం వద్ద మణుగూరు నుంచి బైక్‌పై వస్తున్న తుమ్మలచెరువు గ్రామ పంచాయతీలోని కుర్వాపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన కాటబోయిన సూరయ్యను ఢీకొట్టింది. దీంతో సూరయ్యకు తీవ్ర గాయాలు కాగ స్థానికులు అతడిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే బైక్‌ను ఢీకొట్టి వేగంగా వెళ్లిన ఆ ట్యాంకర్‌ను మణుగూరు మండలం తోగ్గూడెం వద్ద ఎదురుగా వస్తున్న ఓ ఆటోను ఢీకొట్టడంతో మణుగూరులోని సంతోష్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ కోపిరి విజయ్‌కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. బైక్, ఆటోను ఢీకొట్టిన ట్యాంకర్ డ్రైవర్ హనుమాన్ టెంపుల్ సమీపాన ట్యాంకర్‌ను నిలిపివేసి పరారయ్యాడు.

మట్టి తరలిస్తున్న టిప్పర్లు స్వాధీనం

రఘునాథపాలెం: మండలంలోని జింకలతండా గుట్ట నుంచి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న ఎనిమిది టిప్పర్లను స్వాధీనం చేసుకున్నట్లు రఘునాథపాలెం ఎస్‌ఐ కొండల్‌రావు తెలిపారు. కొద్ది నెలలుగా ఇక్కడి క్వారీ నుంచి నేషనల్ హైవే పనులకు మట్టి తరలిస్తున్నారు. అయితే, తనిఖీ సందర్భంగా టిప్పర్లకు అనుమతి లేదని తేలడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అనంతరం మైనింగ్ అధికారులకు సమాచారం ఇవ్వగా, అనుమతి తీసుకొచ్చిన నాలుగు టిప్పర్లను విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

44.50 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కొత్తగూడెంలో 40 క్వింటాళ్లు..

కొత్తగూడెంటౌన్: వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం కొత్తగూడెం టూటౌన్ పోలీసులు పట్టుకున్నారు. టూటౌన్ సీఐ రమేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామవరంలోని లక్ష్మీటాకీస్ ఏరియాలో వ్యాన్‌లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్సై ఖాన్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. అప్పటికే ప్లాస్టిక్ బ్యాగుల్లో బియ్యాన్ని నింపి తరలిస్తుండగా.. వ్యాన్‌ను పట్టుకుని వ్యాన్‌తో పాటు డ్రైవర్ రాము, బియ్యం యజమాని మధు కోరిలను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి విచారించారు. దీంతో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆంధ్రకు తరలిస్తున్నట్లు తెలపగా.. వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.


లక్ష్మీనగరంలో 4.50 క్వింటాలు..

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు, హరిబాబులకు చెందిన ఇళ్లల్లో ఇళ్లల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 4.50 రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయి ఆర్‌ఐ శ్రీరామ్ శనివారం స్వాధీనం చేసుకున్నారు. దీంతో వారిరువురిపై కేసు నమోదు చేయనున్నట్లు సివిల్ సప్లయి ఆర్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దమ్మపేట: క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ముష్టిబండ గ్రామానికి చెందిన బలుసు సోమేశ్వరరావు (40) మద్యానికి బానిసై కుటుంబ పోషణను పట్టించుకోవడం లేదు. దీంతో విసుగుచెందిన కుటుంబసభ్యులు గత నెల 13న అతడిని మందలించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి, ఆపై ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా..అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవికుమార్ తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో యువకుడు..


బాలాజీ(ఫైల్)

అశ్వారావుపేటరూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు శనివారం సాయంత్రం మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మార్నెల బాలాజీ(22) అనే యువకుడు ద్విచక్రవాహనంపై అశ్వారావుపేటకు వస్తున్నాడు. ఈ క్రమంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో భద్రాచలం వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలాజీకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు అంబులెన్స్‌లో ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించి చికిత్స అనంతరం ఖమ్మం ఆస్పత్రికి కుటుంబీకులు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అందిన ఫిర్యాదు మేరకు స్థానిక అదనపు ఎస్సై శివరామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

ముగ్గురికి తీవ్ర గాయాలు


గాయపడిన చంద్రరావు, చందు

అశ్వారావుపేటరూరల్: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు వ్యక్తులు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఊట్లపల్లి సమీపంలో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్రవాహనాలు శనివారం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మండలంలోని రెడ్డిగూడేనికి చెందిన పెనుబల్లి చంద్రరావు, పెనుబల్లి నరేంద్రతో పాటు చర్ల మండలం తెగేడు గ్రామానికి చెందిన కోట చందులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ ద్వారా స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికు తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించాక పరిస్థితి విషమంగా ఉన్న చంద్రరావును ఖమ్మంకు రిఫర్ చేయగా కుటుంబీకులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం

ఎమ్మెల్సీ తాతా మధు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధు

చర్లరూరల్: తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాతా మధు అన్నారు. శనివారం చర్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సోయం రాజారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని, ఈసారి రాబోయే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి తెల్లం వెంకట్రావును ఆదరించి గెలిపించాలన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల గొలుసు కట్టు చెరువులను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నింపే ప్రయత్నం చేసి రైతాంగం జీవితకాలం పంటలు పండించుకునేలా ప్రాజెక్టు డిజైన్ చేసింది సీఎం కేసీఆరేనని, ఈప్రాంతంపై సీఎంకు పూర్తి అవగాహన ఉందన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఐదు మండల కేంద్రాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని, ఇప్పటికే భద్రాచలం, వెంకటాపురంలో సెంట్రల్ లైటింగ్ పూర్తి కావొచ్చిందని తెలిపారు. చర్లలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ల ఏర్పాటుతో పాటు చర్ల ప్రభుత్వ వైద్యశాలలో వారంరోజుల్లోగా వైద్యులను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ కోదండ రామయ్య, పార్టీ మండల కార్యదర్శి పోలిన లంకరాజు, కొటేరు శ్రీనివాసరెడ్డి, తాండ్ర వెంకటరమణ, దొడ్డి తాతారావు, ఎస్‌డీ అజీజ్, దొడ్డి సూరిబాబు, కాకి అనిల్, బోళ్ళ వినోద్, పోలూరి సుజాత, సోయం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు అండగా పోలీస్ శాఖ..


నిత్యావసరాలు అందజేస్తున్న ఓఎస్‌డీ, ఏఎస్‌పీ, సీఐలు

దుమ్ముగూడెం: పేద గిరిజన ప్రాంత గిరిజనులకు, వరద ముంపు గ్రామ పేదలకు శనివారం దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యాన పెద్ద నల్లబల్లి రైతు వేదిక ప్రాంగణంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని భద్రాచలం ఏఎస్‌పీ పరితోష్ పంకజ్, ఓఎస్‌డీ సాయిమనోహర్ ప్రారంభించి మానుగట్ట, కొత్త గుంపు, కొమనాపల్లి, గద్దమడుగు, చింతగుప్ప, సున్నంబట్టి వరద బాధితులు సుమారు 200 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌పీ మాట్లాడుతూ.. పేదవారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన జేసీఐ, నెస్లే సంస్థ ప్రతినిధులైన జేసీఐ ఇండియా జోన్ డైరెక్టర్ విశ్వేశ్వర రావు, పాస్ట్‌జోన్ ప్రెసిడెంట్ సంతోష్‌కుమార్ నల్లా, నేస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ మేనేజర్ వసీం అహ్మదులను అభినందించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఓఎస్‌డీ సాయిమనోహర్, దుమ్ముగూడెం సీఐ దోమల రమేశ్‌లను సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కేశవ్, గణేశ్, పోలీస్ శాఖ సిబ్బంది, స్పెషల్ బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ.3.57 లక్షల గంజాయి స్వాధీనం

భద్రాచలం: ఓ ద్విచక్రవాహనంపై ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్దన్ రెడ్డి, ఏసీ గణేశ్ ఆదేశాలతో ఏఈఎస్ కరంచంద్ ఆధ్వర్యాన ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం టీం, హైదరాబాద్ స్టేట్ టాస్క్‌ఫోర్స్, కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్, భద్రాచలం ఎక్సైజ్ టీం, చెక్‌పోస్ట్ టీం సంయుక్తంగా పట్టణంలో శనివారం తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో కొత్తగూడెం, గోదావరిఖనికి చెందిన గరిగల అనుదీప్, తోట ఆదిత్య సాయి అనే వ్యక్తులు ఎండు గంజాయిని, హోండా డియో ద్విచక్రవాహనంపై రవాణా చేస్తూ భద్రాచలం ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలో పట్టుపడ్డారు. దీంతో వారి వద్ద నుంచి 7.5 కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. ఈ గంజాయి



పట్టుబడిన నిందితులతో ఎక్సైజ్ అధికారులు

విలువ రూ.3.57 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐలు లతీఫ్, సర్వేశ్వర్, నాగేశ్వరావు, రహీమున్నిసా, లావణ్య, సంధ్య, ఎస్‌ఐలు అనిల్, మురళి, గౌతమ్, మురళీకృష్ణ, హెడ్‌కానిస్టేబుళ్లు రామకృష్ణ, హబీబ్, అలీం, కానిస్టేబుళ్లు సుధీర్, హరీశ్, వెంకటేశ్, సుమంత్, విజయ్ వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



రజక/కట్న ప్రసక్తి లేదు/M.Tech, IIT/ C.Govt.సైంటిస్ట్/ఇస్రో/1.25 Lakhs. PM /6'ఎత్తు/29 సంుల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-14785]

గౌడ/ M.Tech / C.Govt. సైంటిస్ట్/ DRDO /85000/-PM / 5'11"ఎత్తు /29 సంుల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14785]

ముదిరాజ్/కట్న ప్రసక్తి లేదు/B.Tech/ Govt.AE/మున్సిపల్ Dept/10 Lakhs. PA/ 5'10"ఎత్తు/29 సంుల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-14785]

యాదవ/ B.Tech / Govt.Jr. Asst./ 50,000/-PM / 5'9"ఎత్తు / 30 సంుల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9963757612 [HA-14785]

కాపు/B.Tech / C.Govt. సైంటిస్ట్/ ఇస్రో/ 1,50,000/-PM / 5'8"ఎత్తు/ 30 సంుల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9618579861 [HA-14785]

హిందూ మాదిగ/ B.Tech / Govt. డిప్యూటీ మేనేజర్ /SBI/ 60,000/-PM/ 5'8"ఎత్తు/29 సంుల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7032058695 [HA-14785]

రెడ్డి/ఆస్ట్రేలియా 28. *సాఫ్ట్‌వేర్, దేశ, విదేశీ Matches. *డివోర్స్ 40. *రెడ్డి డాక్టర్స్. బిజినెస్, NRI, రిచ్ వాళ్ళు ఉన్నారు. WhatsApp for రిజిస్ట్రేషన్ 9392023911 [HA-11788]

కమ్మ/48y/5'9"/Business/ 2 లక్షలు నెలకు/ 100 Cr ప్రాపర్టీ కల్గిన వరుడికి వధువు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8897213126, 7396608019 [H-793406]

రెడ్డి/40y/5'10"/ G. Employ/ 80 వేలు నెలకు/5 Cr ప్రాపర్టీ/Divorce/ పిల్లలులేని వరుడికి అందమైన Degree చదివిన G. Employee / Private Employee వధువు కావలెను. డైరెక్ట్. Ph: 8019468462, 8897213126 [H-793406]

కాపు/33y/5'8"/ సాఫ్ట్‌వేర్/42,000/-M (HYD) కు తగిన వధువు కావలెను. Ph: 9014477788, (W) 8179496129 [HA-30154]

26/5'8", MBA, GENPACT లో పనిచేస్తున్న జొన్నలగడ్డ శ్రీకరికి వైదికి బ్రాహ్మణ కులములో వధువు కావలెను. Ph: 9701060771 [HA-29668]

గౌడ 30/5'10" SWE JOB 30-L P/A WELL SETTLED OWN HOUSE / LANDS గల వరుడికి తగిన వధువు కావలెను: 6281925716 [HA-11789]

గంగపుత్ర (బెస్త) 30/5'9" B.TECH IIT MBA SWE JOB TCS 20-L P/A WELL SETTLED వరుడికి తగిన వధువు కావలెను. ఫోన్: 6301621607 [HA-11789]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ Govt.AEE/ట్రాన్స్‌కో/14 Lakhs. PA/5'8" ఎత్తు/28 సంుల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. Ph: 9676995093 [HA-14788]

బ్రాహ్మణ/2వ పెళ్లి/గుడ్ లుకింగ్ & ఫ్యామిలీ / 45/5'10"/MBA, BE/SWE/5L PM/Hyd/ కోట్ల ఆస్తి వరునికి 1st మ్యారేజ్ బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 8367619529, 9515349877 [HA-14788]

లేట్ మ్యారేజ్ 50 yrs/Hyd/ వెల్ సెటిల్డ్ వరుడునకు ఇంటర్ క్యాస్ట్ లేట్ వధువు కావలెను. సంప్రదించండి: ఫోన్ : 9618050335 [H-788692]

కుల ప్రసక్తి లేదు/ 5'9"/B.Tech/MBA/ 30yrs in Hyd, 15Cr ఆస్తి గల ఉన్నత కుటుంబానికి. ఆర్యవైశ్య వరునికి సంప్రదాయమైన, సరి అగు అందమైన వధువు కావలెను. Ph: 9032006001 [HA-11792]

ఆర్యవైశ్య/ 46yrs/5'.5"/ బిజినెస్, జాబ్, 30Cr స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. (డైరెక్ట్ కాంటాక్ట్, నో బ్రోకర్స్), 9182161015, 7680872085. [T-2232]

కాపు, CNB, 31, 5'9", M.Tech, 200 Cr. ఆస్తి, సొంత వ్యాపారం గల అందమైన వరునకు Any PG డాక్టర్ / Any PG ఇంజినీర్ వధువు గా కావలెను. డైరెక్ట్. 96429 57888 [B-788038]

కుల ప్రసక్తి లేదు. రిచ్, డైవర్స్‌డ్, 33Y, 5.8, MBBS, MD డాక్టర్ @ Own హాస్పిటల్ Hyd / 70 లక్షలు PM / వరుడుకి డాక్టర్ వధువు కావలెను. 78939 71953 [B-1206208]

★

బ్రాహ్మణ వరుడు/43y/ డిగ్రీ/SWE/ 6L per year, Hyd, 2nd మ్యారేజ్ గల వరుడికి 35-40y ఇంటర్ మధ్యతరగతి బ్రాహ్మణ సాంప్రదాయ కుటుంబం గల వధువు కావలెను. డైరెక్ట్. Ph: 9290758336 [H-793362]

బ్రాహ్మణ: 54 Yrs / 5'5" ఫేర్ కలర్ వరుడికి లేట్ మ్యారేజ్, కుల పట్టింపులు లేవు. Govt జాబ్. నెలకు 1 లక్ష సాలరీ. సొంత ఇల్లు గల వరుడికి 1వ, 2వ వధువు కావలెను. రాధ–7730883543, 7095392432. [W-189187]

పద్మశాలి: 54 Yrs / 5'5", విడో వరుడు, Govt జాబ్ (హెల్త్) నెలకు సాలరీ 1 లక్ష గల వరుడికి విడో, డైవర్సీ వధువు కావలెను. రాధ – 7730883543, 7095392432. [W-189187]

CNB Age:25, Ht: 5'5" B.com ప్రాపర్టీ 50cr well settled వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. ఫోన్: 9182772639 [H-788692]

No Caste Bar/1వ, 2వ 1కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK. త్వరగా చూసుకునే వారి కోసం మాత్రమే. Ph: 7794960803 [H-793463]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C.Govt. బ్యాంక్ P.O/SBI / 49000/-PM/ 5'5" ఎత్తు/25 సంుల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-14785]

వడ్డెర/ B.Tech /C.Govt.స్టెనోగ్రాఫర్/ రైల్వే/45000/-PM/5'5"ఎత్తు/25 సంుల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-14785]

SC మాల/B.Tech/Govt.Asst. ఇంజినీర్ /ట్రాన్స్‌కో/70,000/-PM/ 5'4"ఎత్తు/25 సంుల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-14785]

SC మాల/BE/C.Govt.టెక్నికల్ ఇంజినీర్ /DRDO/ 50,000/-PM/ 5'3"ఎత్తు/27 సంుల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8897389698 [HA-14785]

Divorce 36, 38, 45, 51 years. *విడోస్ 46, 48, 51 years. *హై/రిచ్ రెడ్డి 51. *Whatsapp 6304826162 * తోడు/ పార్ట్‌నర్ కోసం. (Confidentional, Trusted సర్వీస్). [HA-11788]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తిలేదు/ A: 30, Qly: డిగ్రీ/ బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి 1st or 2nd మ్యారేజ్ వరుడు కావలెను (ఇల్లరికం Ok). Ph: 9515673252 [HA-11788]

రజక/కట్న ప్రసక్తిలేదు/33/5'4"/ B.Tech/ C.Govt. ట్యాక్స్ ఆఫీసర్/ ఇన్‌కమ్‌ట్యాక్స్ Dept./60,000/-pm గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7013449343 [HA-11788]


రెడ్డి/60 yrs/ 5'4", సొంత ఇల్లు, రెంట్స్, పెన్షన్, 10 ఎకరాల పంట పొలం గల వధువుకు కుల పట్టింపులేని వరుడు కావలెను. Ph: 7730088968 [HA-11788]

Vysyas/ 48y/5'4"/G. Employee/ 60 వేలు నెలకు/Own House/ 2 Cr ప్రాపర్టీ పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 8019484384, 7396608019 [H-793406]

కమ్మ/38y/5'6"/ బిజినెస్/ 80 వేలు నెలకు/ 6 కోట్ల ప్రాపర్టీ కల్గిన Widow వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 7396608019, 8019484384 [H-793406]

రెడ్డి/30y/5'5" / Degree/ Employee/50K pm/ వధువుకు/IT/ G. Employee/ Business/ Well Settled వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 8897213126, 7396608019 [H-793406]

వరుడు కావలెను



2వ పెళ్లి 35 Ys Govt ఎంప్లాయ్, 1,75,000/- (pm) కోట్ల ప్రాపర్టీ కలిగి బాగా స్థిరపడి కుల ప్రసక్తి లేని అందమైన వధువుకు వరుడు కావలెను (పిల్లలు ఉన్నా OK) సంప్ర: 7386550413 [H-788692]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 28, 6', Microsoft, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 31, 5' 11", Cloud & Developer, 180 K, H1. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MS, MBA, 30, 6' 1", Deloitte, 180 K, H1, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి CA, 28, 6' 2", Associate, 15 L P/A, 10 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, 24, 5' 10", Data Analyst, 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 6", PG Doctor, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 27, 5' 7", Deloitte, 10 L P/A, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 2", Qualcomm, 120 K, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

AVINASH REDDY MARRIAGES
రెడ్డి Texas, USA, BE, MS, 25, 5'4", Rich Family, Fair & Slim వధువుకి వరుడు కావలెను.
690, Road No.3, Banjara Hills, (TV 9 : Opp Colony) Hyderabad
www.avinashreddy.com
98480 11818, 93933 11818

రెడ్డి Business, MBA, 29, 5' 11", Hyd, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Detroit, BE, MS, 27, 5' 10", 105 K, 30 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 30, 5' 10", 22 L P/A, Rich, Hyderabad, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Pittsburgh, M Tech (IIIT), MS, 30, 6' 2", Sr Engineer, H1. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, Residency Doctor, 28, 5' 7", 25 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 29, 5' 4", SWE, 72 K, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 28, 5' 2", Sr Consultant, 12 L P/A, 7 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, 32, 5' 4", SWE, 11 L P/A, 10 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

FC / విడో/58y/5'4"/Very Fair/ పెన్షనర్/ సొంత ఇల్లు/ రెంట్స్/ వ్యవసాయ భూములు ఏబాదర బంధీలేని వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 9676949745 [H-793363]

వైశ్య/55y/5'4"/ విడో/ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/80,000/- pm/ 2 సొంత ఇల్లులు ఆంధ్రాలో పొలాలు యాక్సిడెంట్‌లో ఫ్యామిలీని కోల్పోయిన వధువుకి వరుడు కావలెను. Ph: 7780355650 [H-793363]

కమ్మ/విడో/58y/5'5"/ V.Fair/ Govt. Teacher/ బిజినెస్/ సొంత ఇల్లు & రెంట్స్/ 25 ఎకరాల పొలం/2 L /pm గల సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తిలేదు. Ph: 7287079096 [H-793363]

బ్రాహ్మణ/ విడో/ 56y / తెల్లని ఛాయ/ Pensioner 2 ఇల్లులు/సాంప్రదాయ కుటుంబానికి చెందిన వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9121509718 [H-793363]

రెడ్డి/60y/ విడో/ పెన్షనర్/ ఆంధ్రాలో వ్యవసాయ భూములు మరియు Hydలో సొంత కమర్షియల్ కాంప్లెక్స్‌పై మంచి ఆదాయం కలిగిన వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9542445581 [H-793363]

CNB IInd Match కాపు 42/5'4 సెంట్రల్ Govt JOB 10-L P/A OWN HOUSE అందమైన వధువుకు అర్థము చేసుకునే వరుడు కావలెను. ఫోన్: 7702195227 [HA-11789]

మాదిగ 27/5'4 B.TECH Govt JOB. 12-L P/A (OWN HOUSE) కలదు WELL SETTLED అందమైన వధువుకు వరుడు కావలెను.ఫోన్: 9581616774 [HA-11789]

2వ పెళ్లి: కాపు./48Y, Govt.ఎంప్లాయి, 75000/-PM, సొంత ఇల్లు, 40,000/– రెంట్స్ గల వధువుకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. Ph: 8340059430 [HA-14788]

క్రిస్టియన్/2వ పెళ్లి/కుల ప్రసక్తి లేదు/M.Sc, B.Ed/Govt. స్కూల్ టీచర్/50,000/-PM/ 5'4" ఎత్తు/39 సంుల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550650024 [HA-14788]

ఆర్యవైశ్య/22y & 23y&25y&27y&28y& 29y&31y& 33y&35y&37y& 39Y&40y&42y&44y&46y& 48y& 49y & 51y& 53y& 54y& 55y & 57y& 58y& 59y.మసుప్రజా గుప్తా "మా సేవా" (Since: 1996) Ph/WA: 9391937789 [HA-14788]

మున్నూరు కాపు/విడో/52/5'3" / డిగ్రీ/ Govt. జాబ్/ఎడ్యుకేషన్ Dept/1 Lakh.PM తెలంగాణ/Any Govt. బిజినెస్, జాబ్ వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 7036964474 [HA-14788]

బ్రాహ్మణ/33yrs/5'2"/ఇంటర్ * 29yrs/ 5'4"/ డిగ్రీ *25yrs/5'2"/MBA వధువులకు వరులు కావలెను/రిటైర్/Pvt, Govt. జాబ్ & పురోహితం అయినా OK. Ph: 6304338432 [HA-14788]

కాపు, బలిజ/34, 5'2", 2nd మ్యారేజ్ ఫెయిర్, B.టెక్, 100Cr. ప్రాపర్టీ సాంప్రదాయ వధువుకి India/Abroad బిజినెస్ వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. Ph: 7036964474 [HA-14788]

రెడ్డి/విడో/ 27y/ 5'6"/ BBA/ కోట్ల ప్రాపర్టీ గల పిల్లలు లేని వధువుకి తగిన వరుడు కావలెను. Ph:9553652167 [HA-793505]

కుల ప్రసక్తి లేదు/విడో/47y/ ఎంప్లాయిమెంట్ & పబ్లిక్ రిలేషన్ (Dept) 1L P/m/ Own House/ 25 ఎుు ల్యాండ్ కోట్ల ప్రాపర్టీ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8019841527 [HA-793505]

కాపు/లేట్ మ్యారేజ్/33y/5'5/MBA/11 LP/A/Own House, ల్యాండ్స్, కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను (1వ, 2వ OK) Ph:6309344166 [HA-793505]

రెడ్డి/విడో/55y/Fair/Own House (Rents), Business /1. పాప U.S.A సెటిల్డ్/Well Settled/ఏ భాదర బంధీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (సపోర్ట్ ఉండును) ఫోన్: 8519803423 [HA-793505]

రెడ్డి/ డైవర్సీ/ 30y/5'4"/ B.Tech/ 2LP/m/కోట్ల ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 9848226983 [HA-793505]

రెడ్డి 2వ పెళ్లి 45yrs/B.Tech/Govt ఆఫీసర్ ఎలక్ట్రిసిటీ Dept (DE) 3 లక్షలు (pm) పిల్లలు లేని సొంత ఇల్లు +కార్ ఏ బాధర బంధీలేని V. ఫెయిర్‌వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. సంప్ర: 8341454870 [H-788692]

రెడ్డి/53y/రెండవపెళ్ళి/విడో Govt Job / పిల్లలు లేరు/ సొంత ఇల్లులు/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం OK) (నో బ్రోకర్స్). ఫోన్: 7799083500, 7386660643 [HA-793463]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్/పురోహితులకు మ్యారేజ్ త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-14788]

కుల, ఆస్తి పట్టింపులేదు/బిజినెస్, జాబ్, 2L pm, 6 కోట్ల ప్రాపర్టీ అందమైన వధువుకి 1, 2వ వరుడు కావలెను. ముఖాముఖి కల్పించబడును. ఇల్లరికం Ok. ఖచ్చితంగా కుదుర్చబడును. Ph: 9704477206 [H-793456]

ఆదర్శవంతమైన ఆధ్యాత్మికమైన కాపు వరుడు కావలెను. అందమైన విద్యావంతురాలైన ఐశ్వర్యవంతురాలైన 26 సంు విశాఖపట్నం మూగ వధువుకి. Cell: 7032375388, 8341014640 [S-771189]

కమ్మ/31/ ఇంటర్/కమ్మ/33 లేట్ మ్యారేజ్ వధువులకు సాంప్రదాయ కుటుంబం గల కమ్మ వరులు కావలెను. సంప్రదించండి: 89855 87754. [L-798829]

★

పద్మశాలి: 25 Yrs / 5'4", ఫేర్ కలర్, B.Pharmacy చదివిన వధువుకి తగిన వరుడు కావలెను. సంప్రదించండి: రాధ – 7730883543, 7095392432. [W-189187]

పద్మశాలి: 26 Yrs / 5'5", ఫేర్ కలర్, B.Tech, డైవర్సీ వధువు, వెల్ సెటిల్ గల వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. సంప్రదించండి: రాధ – 7730883543, 7095392432. [W-189187]

వేదికలు



కాపు 30y 70K, వరునికి క్రిస్టియన్ కాపు అమ్మాయి కా'' 28y అమ్మాయికి క్రిస్టియన్ కాపు వరుడు కా'' 27y కాపు క్రిస్టియన్ అమ్మాయికి కాపు వరుడు కా'' Ph: 9063855739 [H-788692]

ఫాస్ట్ సెటిల్‌మెంట్. కుల పట్టింపులేని అన్ని కులముల వారికి 1st, 2nd సంబంధములు చూడబడును. Pvt, SWE, Govt, AP+TS సంబంధములు చూడబడును. ఫోన్: 8897091964 [HA-11789]

ఫ్రీ రిజిస్ట్రేషన్ కాపు, మున్నూరు కాపు, రెడ్డి, కమ్మ, గౌడ, ముదిరాజ్ & ఇతర కులాల 1వ, 2వ, లేటు, డాక్టర్స్, ఇంజినీర్స్, SWE, GOvt, Pvt, NRI సంబంధాల ఫాస్ట్ సెటిల్మెంట్‌కై సంప్ర. Ph: 9247217621 [HA-14788]

నూర్‌బాషా ముస్లిం (దూదేకుల) ఆంధ్ర, తెలంగాణ, దేశ, విదేశాలలో జాబ్‌చేయు 1వ, 2వ, డైవర్స్, SWE, డాక్టర్స్, బిజినెస్, Banking, Govt, Pvt వధూవరుల సంబంధాలకై సంప్ర: 9948820402 [HA-793463]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర: 8688006130/ 8555980066 [HA-793463]

మాల, మాదిగ స్పెషల్ : IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK, Ph : 73969 15712 (A). [M-10275]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సంు S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-788919]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సంు వారికి. 9949395407 [H-189422]

ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులములవారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/ MBBS/ PG/ NRI/Pvt/బిజినెస్/1వ/2వ/లేట్ AP, TS 15 సంు Exp. Ph: 8712384555 [H-30503]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam. Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Srinivas, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-14791]

18 సం.ల అనుభవం. జాతక లగ్నంలో వివాహ సమస్య-పరిష్కారములతో సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI,Govt., రిచ్ వారి పెళ్లి సంబంధాలు ఫాస్ట్ సెటిల్మెంట్. పూర్ణ మాట్రిమోని, తిరుపతి, ఒక నమ్మకం. నమో వెంకటేశాయ. 7093722724. [T-1953]

★

అన్ని కులాల వారికి కట్నం ఇవ్వలేని, నిరుపేద వధువులకు & 1వ, 2వ వివాహము వధువులకు (అమ్మాయిలకు) సంబంధాలు కుదుర్చబడును. రాధ – 7730883543, 7095392432. [W-189187]

Free Registration బ్రాహ్మణ మరియు అన్నికులాల SWE, Govt. Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-546]

జిల్లా వార్తలు

గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..

కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి



మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారంటీలను 'గడపగడపకూ కాంగ్రెస్'పేరిట పినపాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు వివరించాలని పార్టీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రతీ గడపకు వెళ్లి బీఆర్‌ఎస్ హామీలను విస్మరించిన తీరును వివరించడమే కాక కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలయ్యే పథకాలను వివరించాలని చెప్పారు. పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతీ కార్యకర్తకు మంచి భవిష్యత్ ఉంటుందని తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

బాలికలు ఉత్తమ ఫలితాలు సాధించాలి



బాలికలతో మాట్లాడుతున్న జీసీడీఓ భూలక్ష్మి

ఎర్రుపాలెం: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాలికలు శ్రద్ధగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జీసీడీఓ భూలక్ష్మి సూచించారు. ఎర్రుపాలెంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోధన, వసతి ఏర్పాట్లను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడాక సూపరింటెండెంట్ కె.సరిత, ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. విద్యార్థులకు మెరుగైన బోధన చేస్తూ తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే, భవన మరమ్మతులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- కొత్తగూడెం ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు
- కిన్నెరసానిలో అద్దాల మేడ ప్రారంభం



కిన్నెరసానిలో అద్దాలమేడను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వనమా, పక్కన డీఎఫ్‌ఓ కిష్టాగౌడ్ తదితరులు

పాల్వంచరూరల్: రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పాల్వంచ మండలం కిన్నెరసానిలో రూ.10.77 కోట్ల వ్యయంతో టూరిజం శాఖ ఆధ్వర్యాన తొమ్మిది కాటేజీలు, అద్దాలమేడ నిర్మించగా శనివారం అద్దాలమేడను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోనే కిన్నెరసానికి ప్రత్యేకత ఉందని, ఇక్కడ ఊటీ మాదిరి వాతావరణం ఉండటంతో పర్యాటకులు అత్యధికంగా వస్తున్నారని తెలిపారు. కాగా, అద్దాల మేడ వరకు వెళ్లే మార్గంలో కొంతదూరమే సీసీ రోడ్డు నిర్మాణానికి అనుమతించగా, మిగిలిన 850మీటర్ల మేర రోడ్డుకు వైల్డ్‌లైఫ్ శాఖ అనుమతించలేదు. దీంతో ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యేకు సమస్యను టూరిజం శాఖ డీఈ రామకృష్ణ వివరించారు. ఈమేరకు ఎమ్మెల్యే ఆరా తీయగా వైల్డ్‌లైఫ్ చట్టం ప్రకారం రోడ్డు నిర్మాణానికి ఉన్నత స్థాయి నుంచే అనుమతి రావాలని అటవీ అధికారులు స్పష్టం చేశారు.

వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత

వన్యప్రాణులు, వృక్ష సంపదను సంరక్షించడం అందరూ బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే వనమా సూచించారు. వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా కిన్నెరసాని డీర్ పార్కు వద్ద వైల్డ్‌లైఫ్ శాఖ ఆధ్వర్యాన నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆ తర్వాత డీఎఫ్‌ఓ కృష్ణగౌడ్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో స్వేచ్ఛగా సంచరించే వన్యప్రాణులను వేటాడటం నేరమనే విషయమై అందరూ అవగాహన పెంచుకోవాలని చెప్పారు. కాగా, అద్దాల మేడ, రెస్టారెంట్, కాటేజీల్లో స్థానిక నిరుద్యోగులకే ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే వనమాకు పలువురు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వైల్డ్‌లైఫ్ ఎఫ్‌డీఓ కట్టా దామోదర్‌రెడ్డి, టూరిజం డీఈ రామకృష్ణ, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, కొత్తగూడెం మార్కెట్ చైర్మన్ భూక్యా రాంబాబుతో పాటు మూర్తి, వెంకట నాగప్రసాద్, మార్గం గురవయ్య, బొర్రా వీరకుమారి, పసల గోపి, కొంగర అప్పారావు, శోభారాణి, రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్మూర్తి, పూసల విశ్వనాథం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, అంబేడ్కర్, చైతన్య, సాధు రాజ్‌గౌడ్, పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల పర్వం

- చివరిరోజు నాలుగు సంఘాల నామినేషన్
- సింగరేణి ఎన్నికలపై కొనసాగుతున్న సందిగ్ధత

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం శనివారం ముగిసింది. పది సంఘాల బాధ్యులు శుక్రవారం నామినేషన్లు దాఖలు చేయగా, చివరిరోజు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్), గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ), సింగరేణి గని కార్మిక సంఘం, ప్రజాతెలంగాణ సింగరేణి కార్మిక సంఘం(టీఎస్‌టీయూసీ) నేతలు నామినేషన్ పత్రాలను ఆర్‌ఎల్‌సీకి అందజేశారు. కాగా, ఇప్పట్లో ఎన్నికలు వద్దని కోరిన సంఘాల నేతలు సైతం నామినేషన్లు దాఖలు చేయడం చర్చనీయాంశమైంది. అయితే, హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నందున ఒకవేళ ఎన్నికల నిర్వహించాలని తీర్పు వస్తే, తాము అర్హత కోల్పోతామనే ఆలోచనతో నామినేషన్లు వేసినట్లు తెలుస్తోంది. కాగా, ఈనెల 9వ తేదీ వరకు ఉపసంహ0రణకు గడువు ఉండగా, ఆతర్వాత మిగిలిన వారి పత్రాలు పరిశీలించి 10వ తేదీన గుర్తులు కేటాయిస్తామని అధికారులు తెలిపారు. మరోపక్క గత నెల 30వ తేదీనే ఓటర్ల జాబితాను అందించాల్సి ఉన్నా యాజమాన్యం తాత్సారం చేస్తుండడానికి వెనుక కారణాలు తెలియరావడంలేదు.

నామినేషన్లు, ఎదురుచూపులు

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు 2017లో జరగగా ఆతర్వాత 2021లో నిర్వహించాల్సి ఉంది. కానీ వాయిదా వేస్తుండగా, ఇప్పుడు కాస్తకదలిక వచ్చింది. అయితే, డీవైసీఎల్సీ కార్యాలయం నుంచి షెడ్యూల్ వెల్లడైన ఓటర్ల జాబితాను మాత్రం యాజమాన్యం సమర్పించలేదు. ఇదిలా ఉండగానే నామినేషన్ల పర్వం ముగియడం.. ఇంకోపక్క కోర్టులో వాదనలు జరుగుతుండగా తీర్పు కోసం అటు కార్మిక సంఘాలు, ఇటు యాజమాన్యం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. హైకోర్టులోని ద్విసభ్యబెంచ్ ఈనెల 11న తీర్పు వెలువరించే అవకాశముందని సమాచారం.



ఆర్‌ఎల్‌సీకి నామినేషన్లు అందజేస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

ఎన్నికల వాయిదా కోసం తీర్మానం?

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలను ఎలాగైనా వాయిదా వేయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా ఉందనే ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఈనెల 6వ తేదీన అన్ని కార్మిక సంఘాల నాయకులను హైదరాబాద్‌లో చర్చలకు యాజమాన్యం ఆహ్వానించింది. ఇప్పట్లో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వద్దని వారితో తీర్మానం చేయించినట్లు తెలిసింది. ఏదిఏమైనా గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతాయా, లేదా అన్నది 11వ తేదీన తేలే అవకాశముంది.

ఇండియా కూటమిగానే పనిచేస్తాం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మంమయూరిసెంటర్: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోనూ ఇండియా కూటమిగానే పనిచేస్తూ కలిసొచ్చే పార్టీలను కలుపుకెళ్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. ఖమ్మంలోని సుందరయ్యభవనంలో శనివారం జరిగిన పాలేరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. బీజేపీతో పాటు దాని కూటమి పార్టీలను దేశవ్యాప్తంగా ఓడించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇదే లక్ష్యంతో వచ్చే ఎన్నికల్లో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ అవలంబిస్తున్న ప్రజాప్రతిరేక విధానాలపై అందరూ అసంతృప్తిగా ఉన్న నేపథ్యాన దేశంలో కచ్చితంగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు బి.వెంకట్, బండి రమేశ్, భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, ఎర్రా శ్రీనివాసరావు, నండ్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను, గుడవర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

వైరారూరల్: రిటైర్డ్ ప్రొఫెసర్ గాలి అరుణ్‌కుమార్ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతి చెందిన అరుణ్‌కుమార్ మృతదేహాన్ని స్వగ్రామమైన వైరా మండలం పూసలపాడుకు తీసుకొచ్చి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహంపై తమ్మినేని ఎర్రజెండా కప్పి నివాళులర్పించాక మాట్లాడారు. నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

ఖమ్మంమామిళ్లగూడెం: రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఏపీ సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్‌జీ సూచించారు. ఖమ్మం, నల్లగొండ, భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఆయన శనివారం ఖమ్మం వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తనతోపాటు ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌గా సునీల్ దియోదర్‌ను నియమించారని తెలిపారు. ఈ నెల 11 నుంచి 15 వరకు జిల్లాలో పర్యటించి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డితోపాటు నాయకులు గెంటెల విద్యాసాగర్, రుద్రప్రదీప్, శ్యాంరాథోడ్, మందా సరస్వతి, అల్లిక అంజయ్య, పుల్లయ్య, భద్రం, లక్ష్మీనారాయణగుప్తా, శ్రీనివాస్, చావా కిరణ్, రవిరాథోడ్, పమ్మి అనిత, గజల శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, ఫణికుమారి తదితరులు పాల్గొన్నారు.



మధుకర్‌జీని సన్మానిస్తున్న నాయకులు

గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తులు

ఖమ్మంసహకారనగర్: ఖమ్మం ఎస్‌ఆర్ అండ్ బీజీఎన్‌ఆర్ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీని నియమించనున్నట్లు ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా తెలిపారు. బోటనీ, కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ అప్లికేషన్స్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ బోధించేందుకు ఆసక్తి ఉండి, సంబంధిత సబ్జెక్ట్‌లో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలైతే 50 శాతం మార్కులు కలిగిన వారు ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈనెల 11న ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తామని తెలిపారు.